జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, జనవరి 7, 2026 పేజీలు: 9


## చైనా మంజాపై సంపూర్ణ నిషేధం ఉల్లంఘిస్తే
# కఠిన చర్యలు

- సంక్రాంతి నేపథ్యంలో జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా
- ప్రజల భద్రతకే ముఖ్య ప్రాధాన్యం



మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో చైనా మంజా ( నైలాన్/సింథటిక్ దారాలు) వినియోగం, అమ్మకాలు, నిల్వలు పూర్తిగా నిషేధితమని జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చైనా మంజాను విక్రయించినా, ఉపయోగించినా లేదా

-మిగతా 2లో..



## మళ్లీ బ్యాలెట్ పేపర్‌తోనే
# మున్సిపల్ ఎన్నికలు




**కొల్లాపూర్ జనవరి 6 ప్రజా జ్యోతి**
మునిసిపల్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ తోనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు ఎన్నికలు జరిగే 117 మున్సిపాలిటీలు 6 కార్పొరేషన్లు పరిధిలో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించింది,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు మున్సిపల్ ఆఫీసర్లు బ్యాలెట్ పేపర్ కోసం పేపర్ కంపెనీలకు ముందస్తు ఆర్డర్లు పంపించారు ఎప్పుడు ఎన్నికలు జరిగితే అప్పుడు వెంటనే ముద్రించి అందించే లా పేపర్ ను రెడీ చేసి పెట్టు కోవాలని ఆదేశించారు. 2014లో ఈవీఎంలతో 2020లో కరోనా కారణంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు

-మిగతా 2లో..

-మళ్లీ బ్యాలెట్ పేపర్‌తోనే మున్సిపల్ ఎన్నికలు
-2014లో ఈవీఎంలతో 2020లో
-కరోన కారణంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తారని ప్రభుత్వం సమాచారం
-మునిసిపల్ ఎన్నికలకు బ్యాలెట్ వైపే ముగ్గు చూపుతున్నట్లు ప్రభుత్వ సమాచారం
-బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లు తదితర సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని అధికార యంత్రాంగానికి సూచనలు అందిస్తున్నట్లు ప్రభుత్వ సమాచారం



## ఉడందాపూర్ రిజర్వాయర్ ఆర్‌అండ్‌ఆర్ పనులు
# వేగవంతం చేయాలి

- భూ స్వాధీనం, పరిహార సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి
-కలెక్టర్ విజయేందిర బోయి

2లో



## కృష్ణా జాలల కోసం బీఆర్ఎస్
# పోరుబాట

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పథకాలనుపరిశీలించిన ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీమంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు

**కొల్లాపూర్ జనవరి 6 ప్రజాజ్యోతి**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకులో నార్లాపూర్ రిజర్వాయువును సందర్శించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు. ప్రాజెక్టుల్లో నీళ్లు 7 టీఎంసీల నీళ్లు మాత్రమే ఇందులో ఉన్నాయి తప్ప 100 టీఎంసీలు నీళ్లు ఎక్కడున్నావో చెప్పాలని రాష్ట్రం ప్రభుత్వంపై మాట్లాడారు. 90 టీఎంసీల నీళ్లు వచ్చిందంటే కారణం ఆంధ్రకు చెందిన వారు

-మిగతా 2లో..



# బ్యాలెట్ పేపర్‌తోనే మున్సిపల్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు ఈ సారి కూడా బ్యాలెట్ వైపే మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తోంది ముఖ్యంగా బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లు తదితర సామగ్రిని సిద్ధం చేసుకోవా లని అధికార యంత్రాంగా నికి సూచనలు అందినట్లు సమాచారం అయితే ఈ అంశంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇటీవల కాలంలో ఎన్నికల నిర్వహణ విధానంపై జరుగుతున్న చర్చల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు రాజకీయ వర్గా ల్లో ప్రచారం జరుగుతోంది. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు అవగాహన మరింత స్పష్టంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే సమయంలో ఎన్నికల సిబ్బంది నియామకం లెక్కింపు ప్రక్రియ భద్రతా ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు సమాచారం ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందనే అభిప్రాయం కొంతమంది రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తమవుతోంది. అయితే బ్యాలెట్ విధానం తో ఎన్నికలు నిర్వహించ డంపై కొన్ని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎక్కువ సమయం పడటం మానవ తప్పిదాలకు అవకాశం ఉండటం వంటి అంశాలను ప్రతిపక్ష పార్టీలు ప్రస్తావి స్తున్నాయి మరోవైపు ఈవీఎంలపై ఉన్న అనుమానాల నేపథ్యంలో బ్యాలెట్ విధానమే ఉత్తమమన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

# కృష్ణా జాలల కోసం బీఆర్ఎస్ పోరుబాట

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకంటే ఆంధ్రవారిని ఇక్కడ తెచ్చి పెట్టుకున్నా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం. శ్రీశైలం రిజర్వాయర్ నీళ్లు ఇక్కడికి 100 కిలోమీటర్ల లో శశ్యామలంగా ఉన్నాయి కానీ జూరాలలో ఎండిపోయి బురద ఉన్నది మరి దీనికి సమాధానం ఏం చెప్తారు ప్రభుత్వం చెప్పాలి అని మాజీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ మేము కాదు, మాజీ రిటైర్మెంట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు అక్కడ ఉంటే బాగుండదు ఇక్కడ ఉండాలి అని డిజైనింగ్ చేస్తేనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ కలిసి ఇక్కడ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కట్టుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము ప్రాజెక్టులను ఎండగొట్టడానికి ప్రయత్నాలు చేస్తుందని మీడియా ముందు మాజీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. 90 టీఎంసీల నీళ్లు ఇవ్వకపోయినా మేము ఒప్పుకోము కానీ ఇక్కడ పక్కన హొటల్ ట్రావెల్ రన్ చేశారు కానీ ఇక్కడ కుంట మాత్రం నిండ లేదు మరి ఎవరి లోపం సమాధానం చెప్పాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు టీఎంసీల నీళ్లను తీసుకుంటే 90 కి.ఎం.సిల ప్రాజెక్టు నిండుతాయా లేక 200 టిఎంసిల నీళ్లు ఉన్న ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ ప్రజలు రైతులు ఆలోచన చేయాలి ఈ విషయం పైన పక్కల మోటార్లను రన్ చేస్తే ఒక మోటారు ఎత్తి పోసిన ఇంతవరకు కుండ నిండలేదు మన కారణం ఎక్కడ ఉందో కాంగ్రెస్ ప్రభుత్వము సమాధానం చెప్పాలి. అనంతరం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారంపై మరియు నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం అన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకోవడానికి అనుకూలం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేయడానికి ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మరెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,అంజయ్య యాదవ్, మరి జనార్దన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి. బీరం హర్షవర్ధన్ రెడ్డి. అందరూ కలిసి ఇంకా మిగిలి ఉన్న ప్రాజెక్టులను కూడా పరిశీలిస్తామని ప్రింట్ మీడియా సమక్షంలో మాజీ మంత్రులు మాట్లాడారు వారితో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# చైనా మంజాపై సంపూర్ణ నిషేధం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

దాని వల్ల ప్రమాదాలు సంభవించినా సంబంధితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి హానికరమేకాకుండా ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దారాలతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో పలుచోట్ల ప్రమాదాలు, గాయాలు నమోదు అయ్యాయని ఆమె గుర్తుచేశారు. చైనా మంజా విక్రయం లేదా వినియోగం చేసిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టం– 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా ఈ దారాల విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను పూర్తిగా దూరంగా ఉంచి సాధారణ దారాలతోనే గాలిపటాలు ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసేటప్పుడు కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాల వంటి సురక్షత ప్రదేశాల్లోనే వ్యవహరించాలని, భవనాలపై నుండి గాలిపటాలు ఎగరేసే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినవారు వెంటనే డయల్ – 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ జానకి పిలుపునిచ్చారు.

# ఉడందాపూర్ రిజర్వాయర్ ఆర్అండ్ఆర్ పనులు వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉడందాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించిన పునరావాసం (ఆర్ అండ్ ఆర్) పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భూ నిర్వాసితులకు న్యాయం చేసే దిశగా అన్ని పెండింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వీసీ సమావేశ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వల్లూరు, ఉడందాపూర్ ప్రాంతాల్లో కొంతమంది రైతులకు ఇంకా పరిహారం అందలేదని, కొన్ని కేసులు న్యాయపరంగా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి, మిగిలిన పనులు ప్రారంభించాలన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఇంకా పూర్తికాని భూ స్వాధీన ప్రక్రియను వెంటనే ముగించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ప్లాట్లు కేటాయించారో, ఇంకా ఎంతమందికి కేటాయించాల్సి ఉందో పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పునరావాస కాలనీల్లో పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆలయాలు, బస్ షెల్టర్లు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు వంటి మౌలిక వసతుల పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పరిహారం చెల్లించినప్పటికీ కొన్ని భూములు ఇప్పటికీ ప్రభుత్వాధీనంలోకి రాలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత భూముల స్వాధీనానికి అవసరమైన న్యాయ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉడందాపూర్ రిజర్వాయర్‌కు సంబంధించిన అన్ని ఆర్ అండ్ ఆర్ పనులను వేగవంతంగా అమలు చేసి, భూ నిర్వాసితులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యమని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.

సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఆర్‌డిఓ ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాసరావు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 06:**

అలంపూర్ జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం మంగళవారం రోజున 10వ బెటాలియన్ బీచుపల్లిలో నిర్వహిస్తున్న అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ఉ2026 కార్యక్రమాన్ని గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ 100 మీటర్ల రన్నింగ్ పోటీలకు జెండా ఊపి అధికారికంగా స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10వ బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు పాల్గొని గద్వాల జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్పీకి వివరించారు.

ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా 100 మీటర్లు 400 మీటర్లు, 4ఐ400 రిలే లాంగ్ జంప్, హై జంప్ షాట్ పుట్, జావలిన్ త్రో ఫైవ్ కిలోమీటర్ల రన్ క్రిట్ వంటి అనేక రకాల క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ..పోలీస్ మరియు క్రీడలు వేరు కావు పోలీస్ అంటేనే క్రీడ,క్రీడ అంటేనే పోలీస్. శారీరక దృఢత్వం మానసిక స్థైర్యం పోలీస్ జీవితానికి అత్యంత అవసరం అని పేర్కొన్నారు క్రీడల ద్వారా క్రమశిక్షణ సమన్వయం ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతాయని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతి పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మొత్తం 250 మంది పోలీస్ సిబ్బంది పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో స్నేహభావం క్రీడాస్ఫూర్తి మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి,పాని అధికారులు,సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే ఇంధనం లేదు

మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ బంక్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనదారులకు ఇకపై పెట్రోల్ ఇవ్వొద్దని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. "నో హెల్మెట్ – నో ఫ్యూయలు నినాదంతో అన్ని పెట్రోల్ బంకుల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ ఆదేశాలు వెల్లడించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వలన జరిగే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా ఈ నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.



# కృష్ణా జలాల కోసం పోరుబాట

**-జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలిసి గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**







**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 06:**

కృష్ణా జలాల కోసం పోరుబాట పట్టిన మాజీ బిఆర్ఎస్ మంత్రులు మంగళవారం రోజున జూరాల ప్రాజెక్టు నుండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీరు తీసుకోవాల్సిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారంపై నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం అన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకోవడానికి అనుకూలం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేయడానికి ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,అంజయ్య యాదవ్, మరి జనార్దన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి లతో కలసి,గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు జూరాల ప్రాజెక్టును సందర్శించారు.ఈ కార్యక్రమంలో జాంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,మోనేష్,గంజిపేట రాజు,చక్రీధర్ రెడ్డి,శ్రీరాములు, శ్రీనివాస్,గోవిందు,భరత్‌సింహారెడ్డి,లక్ష్మారెడ్డి,అబ్రహం,నాగరాజు,గౌనుపాడురాము,రజినిబాబు,శ్రీనివాసులు,వెంకటేష్,నరసింహులు,రవి,వీరేష్,ఉమ్మడిమహబూబ్ నగర్ మరియు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ం పాల్గొన్నారు.

# కొడంగల్‌లో సి.యం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి**






**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి06:**

కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.యం.ఆర్.ఎఫ్) కింద మంజూరైన చెక్కులను కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు తదితర అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు ఈ సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా మారిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన తిరుపతి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షమమే ధ్యేయంగా అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ముఖ్యంగా పేదలు,నిరుపేదలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో సి.యం.ఆర్.ఎఫ్ ఒక భరోసాగా నిలుస్తోందని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,గ్రామపెద్దలు, లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఖాజీపూర్ లో1. మమ్మిళ అనసుయ,2.జంగం రవి,3.చాకలి ఆనంతమ్మ,4.సవారీ పద్మమ్మ,గాను మొత్తం 2లక్షల 25 వేయిల రూపాయల చెక్కులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,జి.రఘు,శ్రీనివాస్,లాలప్పతో పాటు గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు గురుకులం క్రీడాకారుడు ఎంపిక



**జనవరి -6 ధన్వాడ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి హరీష్ జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడుఈ నెల 8 నుంచి 12 వరకు రాజస్థాన్ రాష్ట్రం చూతన్ బరామారిలోని వీర తార్ సీనియర్ సెకండరీ స్కూల్లో నిర్వహించనున్న 69వ జాతీయస్థాయి ా+ఖీ× (17 సంవత్సరాల లోపు బాలుర) నెట్‌బాల్ పోటీల్లో హరీష్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు గత నెల నల్లగొండ జిల్లా హాలియాలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో హరీష్ అద్భుత ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టు ద్వితీయ రన్నర్ అప్ (బ్రాంజ్ మెడల్) సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు ఈ ప్రదర్శన ఆధారంగా ఆయనను జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ జట్టుకు ఎంపిక చేసినట్లు వెల్లడించారుహరీష్ ఎంపిక పట్ల కోచ్ డా రామ్మోహన్ గౌడ్ పీ ఈ టి ఆంజనేయులు హౌస్ మాస్టర్ తిమ్మప్ప సంజీవ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పున్నమి యజ్ఞ భరత్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 06 (ప్రజా జ్యోతి)**

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నారాయణపేట జిల్లాకు చెంది శంషాబాద్లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని, పాఠశాల, కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## ఖాజీపూర్ రోడ్డు పనులను పరిశీలించిన సర్పంచ్ యం.సాయప్ప



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి06:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ యం.సాయప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను వేగవంతంగా,నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సర్పంచ్ ఆదేశించారు.రోడ్డు నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్ణీత గడువులో పనులు పూర్తిచేయాలని స్పష్టంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,మద్దూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప,శ్రీనివాస్ లాలప్ప గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు,స్థానికులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ అందజేత

**మునిపల్లి జనవరి 6 ప్రజాజ్యోతి:-**

ఈరోజు మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందినఐదు మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్‌చెక్కులను అందజేసిన మునిపల్లి మండల మాజీ తాజా జెడ్పిటిసి పైతర మీనాక్ష సాయికుమార్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుపైతర సాయికుమార్ మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడిగామా శివ శంకర్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని చికిత్సలకు సీఎంఆర్ఎఫ్ తో మంచి హాస్పిటల్ లో చికిత్స చేయించుకోవాలనినిరుపేదలైన వారికి ఆర్థిక ఇబ్బందులుకొంతవరకు తగ్గుతాయనిమండలంలోని ప్రజలు సీఎంఆర్ఎఫ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలనివారు అన్నారుఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల మీజ యాదవ రెడ్డి గారి సహాయంతో చెక్కులు రావడం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్‌బిఆర్ఎస్ పార్టీ నాయకులుబుర్ర సురేష్‌బుర్ర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

## మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్







**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి06:**
పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని,ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మద్దూర్ టౌన్ పరిధిలో పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న ఆటోలు, ఇతర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ప్యాసింజర్లను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (యం.వి ఐ)అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. అదేవిధంగా వాహన చట్టాలను ఉల్లంఘించిన 20 వాహనాలకు మొత్తం రూ.6,365/-జరిమానా విధించామని వివరించారు.పరిమితికి మించి ప్యాసింజర్లను తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఇది ప్రయాణికుల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతుందని ఎస్సై హెచ్చరించారు.ముఖ్యంగా ఆటోలు,గూడ్స్ వాహనాల్లో అక్రమంగా ప్యాసింజర్లను లేదా ఓవర్‌లోడింగ్‌తో సరుకులను తరలించకూడదని వాహనదారులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజల ప్రాణాల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, వాహనదారులు తమ వాహనాలకు అనుమతించిన పరిమితిలోనే ప్యాసింజర్లు లేదా సరుకులు తరలించడంతో పాటు హెల్మెట్, సీటుబెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై విజయ్ కుమార్ సూచించారు.రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు ప్రజలు సహకరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని,ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ సింధుజ



**కొల్లాపూర్ జనవరి 6 ప్రజా జ్యోతి**
గ్రామంలో ఎన్నికల ముందుఇచ్చిన మాటకు కట్టుబడి చేసిన పనితోనే సమాధానం ఎన్మనబెట్ల గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఏడో వార్డు ఎనిమిదో వార్డులకు సంబంధించిన మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ రిపేర్ పనులను ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేసి ఎన్మనబెట్ల సర్పంచ్ సింధుజ సురేందర్ వారితోపాటు వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచ్ రమేష్ నాయక్ పాల్గొని పనులకు మద్దతు తెలిపారు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలే తీర్చడమే ప్రాధాన్యంగా. గ్రామంలో ఉన్నపైప్‌లైన్ రిపేర్ పనులను బాగు చేయించి ఏడో ఎనిమిదో వార్డుల ప్రజలకు ఇకపై నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని వివరించారు.కార్యక్రమశీలోబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపు రాజు కుంట కట్టపై నూతనంగా విద్యుత్ స్తంభాలు



**కొల్లాపూర్ జనవరి 6 ప్రజా జ్యోతి**
మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో మల్లపురాజు కుంట కట్టపై నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు, అలాగే మల్లపురాజు కుంట కట్టపై నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసుకో వాలని వార్డు కౌన్సిలర్లు కాంట్రాక్టర్లకు పిలుపులు.మున్సిపాలిటిల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు వేగవంతంగా పనులు పూర్తి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ నాయకులు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# 2004 తర్వాత నియామకం అయిన వారికి సిపిఎస్ రద్దు చేయండి

## - కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్





జనవరి 6 /(ప్రజా జ్యోతి)
PRTU TS-2026 క్యాలెండర్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలు సందర్శించి PRTU TS-2026 క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ను ౹ా౼ుఖ ఖా కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో అందజేశారు..ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దండు శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఎన్నికల సమయంలో 2004 తర్వాత నియామకం అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్( సి పి యస్)ను రద్దు చేసి పాత పెన్షన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు, కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ పథకం అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు గణేష్ సింగ్, సంతోషి, నాగభూషణం, సోమనాథ రెడ్డి,మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు ఖాసిం అలీ, నర్సింహులు,రవికుమార్, రవితేజ,అనిల్,వినోద్,రేఖా,మమత,అనిల్,సూర్యకాం,సంగీత,Qurshida,Tasleem, Shalini Teresa తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి ఎం. పి.పి.ఎస్. (ఎస్.సీ.) పాఠశాలను ఆకస్మికంగా విజిట్ చేశారు

**కొల్లాపూర్ జనవరి 6 ప్రజా జ్యోతి**
పాఠశాలలో 5,4.3 వ తరగతుల విద్యార్థులను వారి యొక్క పర్ఫామెన్స్ ను చూశారు. విద్యార్థుల పర్ఫామెన్స్ చాలా తక్కువగా ఉండడం వలన ఇట్టి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు చూచనలు ఇచ్చారు ప్రత్యేకముగా 3వ.తరగతి విద్యార్థులకు ఎఫ్. ఎల్.ఎస్.పరీక్షను నిర్వహించుటకు సంసిద్ధం చేయాలని ఇట్టి తరగతి విద్యార్థులు అక్షరాలు గుర్తించి చదవడం బొమ్మలు గుర్తించుట ఒక చిన్న పేరాగ్రాఫ్ ను చదివి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయగలుగుట ఈ విధంగా విద్యార్థులను సంసిద్ధ చేయాలని సూచించనైనది ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్లు మిడ్డేమిల్ రిజిస్టరు పరిశీలించనైనది వంట వారి దగ్గరికి వెళ్లి వంటగది పరిశుభ్రంగా ఉంచాలని మెనూ ప్రకారము విద్యార్థులకు నాణ్యమైన వేడివేడి భోజనము అందించాలని సూచించనైనది. ఇట్ విసిటింగ్లో జడ్.పి.హ్. ఎస్.బాయ్స్ ప్రధానోపాధ్యాయులు వనజ సీ.ఆర్.పి.సుమిత్ర పాఠశాల ఉపాధ్యాయులు వారితోపాటు విద్యార్థులు ఉన్నారు.



# జిల్లా గురుకులంలో విద్యార్థినుల అస్వస్థత ఘటనపై కలెక్టర్ స్పందన

## - తక్షణ విచారణకు ఆదేశాలు అధికారుల బృందం పాఠశాల సందర్శన

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లాలోని మహమ్మదాబాద్ మండలం నంచర్లలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కొన్ని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పందించి తక్షణ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీత, సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త వాణిశ్రీలను వెంటనే గురుకుల పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు నంచర్ల సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వంటశాల, డార్మిటరీలు, వాష్‌రూమ్‌లు, వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అరుణ వివరాల ప్రకారం సోమవారం ఉదయం అల్పాహారం అనంతరం ఐదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని మహమ్మదాబాద్ పీహెచ్‌సీలో చేర్చి ఇంజెక్షన్, సెలైన్‌తో చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీత తెలిపారు.



## మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాలో లోపాల పరిష్కారానికి స్పెషల్ రివ్యూ

### – 10న తుది జాబితా – కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఈ నెల 1వ తేదీన వార్డులవారీగా ప్రచురించిన మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. జిల్లాలోని మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో ప్రచురించిన ముసాయిదా జాబితాపై మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థలో 144, భూత్పూర్ మున్సిపాలిటీలో 88, దేవరకద్ర మున్సిపాలిటీలో 9అభ్యంతరాలు స్వీకరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సమావేశంలో తెలియజేసిన ప్రధాన అంశాలు ఒక వార్డులో ఉండే ఓటర్లు మరో వార్డులో చేరడం, ఒకే కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో కనిపించడం, ఒకే కాలనీ ఓటర్లు రెండు – మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటరుగా నమోదవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టితో పునఃపరిశీలన చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యంతరాల పరిశీలన ఈ నెల 9వ తేదీ వరకు పూర్తి చేసి, 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అంతవరకు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే, సంబంధిత రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు.ఓటరు జాబితా నవీకరణ అక్టోబర్ 1, 2025 పరిస్థితులను ఆధారంగా తీసుకుని అప్డేట్ చేయబడుతుందని, అదే డేటాతో తుది జాబితా విడుదలవుతుందని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి లోపాలు లేని



ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావడానికి చర్యలు కొనసాగుతున్నాయని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశానికి ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం మున్సిపాలిటీల్లో హెల్ప్‌డెస్క్‌లు, కంప్యూటర్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసి అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందని తెలిపారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారం సమయానికి అందించాలని, ముసాయిదా జాబితా ముందుగానే అన్ని పార్టీలకు పంచాలని కోరారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి06:**
మద్దూర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగులు వంచర్ల బాలయ్య,పదవి విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి పాల్గొని వారికి శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ,వంచర్ల బాలయ్య,తమ ఉద్యోగ కాలంలో ఆర్టీసీ సంస్థకు నిష్టతో,నిజాయితీతో సేవలందించారని కొనియాడారు.వారి సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.పదవి విరమణ అనంతరం కూడా వారు ఆరోగ్యంగా,ఆనందంగా జీవించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి,ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,రమేష్ రెడ్డి,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప,జి.రఘు,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ

**కొల్లాపూర్ జనవరి 6 ప్రజా జ్యోతి**
మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలిపారు పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీల్లో సిపిఎం పార్టీ ఉంటుందని మాట్లాడారు.వారి గెలుపుకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించమని కొల్లాపూర్ పట్టణంలో కాలనీలో రోడ్ల సమస్యపై వీధిలైట్ల సమస్యపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై పోరాటాలు చేశామన్నారు కరెంటు స్తంభాలు లేని చోట కరెంటు స్తంభాల కోసం ఆందోళన నిర్వహించామని వాటి ఫలితంగానే అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన అన్నారు. కావున పట్టణ ప్రజలు కోసం నిత్యం ప్రజా సమస్యల పైన పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి




శివవర్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్, టౌన్ కార్యదర్శి ఎండి సలీం, సిపిఎం నాయకులు వెంకట్, సంజీవ్, సాయికుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగొండలో ముడా నూతన భవనానికి స్థల కేటాయింపు కలెక్టర్‌కు మూడా చైర్మన్ కృతజ్ఞతలు”

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**



మహబూబ్‌నగర్ నగరం ఏనుగొండలో మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథరిటీ (ము డా) నూతన భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించిన సందర్భంగా కలెక్టర్ విజయేందర్ బోయి, అదనపు కలెక్టర్ (ల్యాండ్ బ్రాంచ్) శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్‌లను మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముడా నూతన భవనం ఏర్పాటుతో పట్టణ అభివృద్ధి కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని మూడా అధికారులు ఈ సందర్భంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడా వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సీపీవో శేఖర్, ఏఓ శివరాజ్ పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్‌లో వసతి ఆహార సదుపాయాల పరిశీలన

### – విద్యార్థినీలతో కలిసి టిఫిన్ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
హన్వాడ మండల కేంద్రంలో గల మాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయం టిఫిన్ సమయంలో విద్యార్థినీలతో కలిసి కూర్చుని టిఫిన్ చేస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ఆహార నాణ్యతపై విద్యార్థినీల అభిప్రాయాలు తెలుసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, హాస్టల్ వసతి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలపై స్నేహపూర్వకంగా ముచ్చటించారు. తదుపరి వంటగదిని పరిశీలించిన అదనపు కలెక్టర్ నిత్యావసర సరుకులు ఉంచే గదిలో నిల్వ ఉన్న బియ్యం, పప్పులు, చింతపండు, నూనె, కూరగాయలు తదితర సరుకుల నాణ్యతను ఒక్కొక్కటిగా పరిశీలించి ఆహార భద్రతా ప్రమాణాలపై సూచనలు చేశారు. అదనంగా పదవ తరగతి తరగతి గదిని సందర్శించిన మధుసూదన్ నాయక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినీలకు మానసికంగా సిద్ధం కావాలని, సమయపాలన పాటించాలని, అన్ని సబ్జెక్టులపై సమాన ప్రాధాన్యతతో పట్టు సాధించాలని సూచించారు. సందేహాలు వెంటనే ఉపాధ్యాయులను అడిగి క్లియర్ చేసుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థినులు విద్య, వసతి, ఆహారం, ఆరోగ్య పరంగా మరింతగా సౌకర్యాలు పొందేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.



## మండలాల వారీగా పెండింగ్ సర్వే పనులు వెంటనే పూర్తి చేయాలి

### – ఎఫ్‌లైన్ పిటిషన్లు ఫీల్డ్‌లోనే పరిష్కరించండి –అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలోని అన్ని మండలాల సర్వేయర్లతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సర్వే పనులను వాయిదా వేయకుండా సమయానికి పూర్తి చేయాలని ఆయన సర్వేయర్లను ఆదేశించారు. ఎఫ్‌లైన్ పిటిషన్‌ల (ఎఫ్-లైన్ అప్లికేషన్లు) విషయమై మాట్లాడిన అదనపు కలెక్టర్
పిటిషన్లు వచ్చిన వెంటనే ఫీల్డ్‌కు వెళ్లి, అక్కడి పరిస్థితులు పరిశీలించి, ప్రజలకు ఆలస్యం లేకుండా పరిష్కారం ఇవ్వాలని సూచించారు. భూసర్వే కేసుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని ఆయన స్పష్టం చేశారు.
సర్వే సంబంధిత పనుల్లో నిర్లక్ష్యం, ఆలస్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించిన మధుసూదన్ నాయక్
ప్రతి మండలంలో పెండింగ్ కేసుల వారీగా పురోగతి నివేదికను సమయానుకూలంగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్‌తో పాటు అన్ని మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.



# కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో మత్స్యకారులకు పోలీసుల అవగాహన

## -బాల కార్మికులు, నిషేధిత అలివి వలలపై కఠిన చర్యలు
## -చిన్నంబావి మండల ఎస్ఐఏనాగరాజు హెచ్చరిక

**చిన్నంబావి, జనవరి 6 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని కాల్లూరు గ్రామంలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో మత్స్యకారులకు చట్టాలపై పూర్తి అవగాహన కల్పించడమే లక్ష్యంగా చిన్నంబావి మండల పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ. నాగరాజు పాల్గొని కీలక సూచనలు చేశారు.బాల కార్మికులను పనుల్లో పెట్టుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధమని, ఎవరైనా బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తే బాల కార్మికుల నిర్మూలన చట్టం కింద కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. అలాగే



కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నిషేధిత అలివి వలలతో చేపల వేట చేపట్టరాదని స్పష్టంగా తెలిపారు.నిషేధిత వలలతో వేట చేసినట్లు సమాచారం అందితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని అన్నారు.కృష్ణానదిలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, పరివాహక ప్రాంతాల్లో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ఏ. నాగరాజు పిలుపునిచ్చారు.

# హైటెన్షన్ వైర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు

### జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 6 (ప్రజా జ్యోతి)**

కల్వకుర్తి పట్టణ పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఇళ్లపైనున్న హై టెన్షన్ వైర్ల సమస్య గురించి శాసనసభలో ప్రస్తావించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికైన తర్వాత విద్యానగర్ లో ఇళ్లపైనున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను గురించి గతంలో కల్వకుర్తి పర్యటనకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కాలనీవాసుల సమస్యను వివరించి వినతి పత్రం అందించగా త్వరితగతిన సమస్యను పరిష్కరించేలా చూడాలని ఉప ముఖ్యమంత్రి ఇండియా సిమెంట్ చేసి సంబంధిత శాఖ పంపించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిన్న శాసనసభ జిరో అవర్ లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యానగర్ కాలనీవాసుల సమస్యను గురించి మరొక్కసారి సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. గత 20 సంవత్సరాల క్రితం లేఅవుట్ యజమానులు చేసిన తప్పిదానికి నేటికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్లాట్లు కొన్న తర్వాత విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు కావడంతో ప్లాట్లు కొనుక్కున్న వినియోగదారుల తీవ్రంగా నష్టపోయారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 20 సంవత్సరాలుగా



కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్ల కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం

## -చిన్నంబావిలో కాంగ్రెస్‌పై అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్
## -రెండు రోజుల్లో కొనుగోలు లేకపోతే ఆందోళనలు

**చిన్నంబావి, జనవరి 6 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు నిర్వీర్యంగా మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రైతు పండించిన ధాన్యాన్ని నెలలు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు మండిపడ్డారు.ఇది ప్రజా ప్రభుత్వమా, రైతు పాలిట శాపనార్థ ప్రభుత్వమా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. 40 రోజులు దాటినా వడ్లకు కాంటాలు వేయకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందని వ్యాఖ్యానించారు.ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు నెలల తరబడి ఆరబెట్టుకుని కొనుగోలు కోసం ఎదురు చూస్తుంటే, అధికారులు 'సంచులు లేవు' అంటూ బాధ్యత తప్పించుకుంటున్నారని విమర్శించారు. తీవ్రమైన చలిలో రాత్రింబగళ్లు వడ్ల వద్ద కావలి కాస్తూ రైతులు ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా కూడా లేదని అన్నారు.రెండు రోజులలోపు చిన్నంబావి మండలంలో వడ్ల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోతే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చిన్నంబావి సెంటర్‌లో ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల హక్కుల కోసం ప్రభుత్వ మెడలు వంచే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి, నంది సత్యారెడ్డి, ఉగ్ర నరసింహ, బీఎస్పీ నాయకులు బూరుగుల మునిస్వామి, బీఆర్ఎస్ నాయకులు తగరం ఆటో కురుమయ్య, శివారెడ్డి, గుండ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

## - ర్యాలీ నిర్వహణ
## - డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆధ్వర్యంలో డ్రైవర్లకు చైతన్య కార్యక్రమం





**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్‌లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో 2 టౌన్ పోలీసులు మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రధాన అతిథిగా పాల్గొని ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై సూచనలు అందించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగం ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని ఆమె సూచించారు. రోడ్డు నిబంధనలు, పాదచారుల భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటనపై అవగాహన కల్పించారు. తదుపరి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో రోడ్డు క్రమశిక్షణపై చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని పోలీసులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, కార్తీక్ సహా సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ ఉప సర్పంచ్

**చిన్నంబావి, జనవరి 6 (ప్రజాజ్యోతి)**

పిల్లలకు భోజనం మంచిగా వండి పెట్టాలని వంటశాలనీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కేతపాగ. జయమ్మ ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్ అన్నారు మంగళవారం రోజున చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె స్వయంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు అనంతరం పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకుని. సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కే లక్ష్మయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేల ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామస్తులు తెలుగు కృష్ణయ్య వంగూరు బాలకృష్ణ బత్తుల వెంకటరాముడు దాసరి కొములయ్య హుస్సేన్ రెడ్డి మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు



# సారు జోలికొస్తే జిల్లా అధికారులే వణికిపోతారట..!

**జడ్చర్ల, జనవరి 06, ప్రజా జ్యోతి**

జడ్చర్లలో ఒక అధికారి ప్రవర్తన ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. తాను చేసే పనుల్లోకి ఎవరూ జోక్యం చేయలేరనే భావనతో, "నా జోలికొస్తే జిల్లా అధికారులకే ఇబ్బందులు తప్పవు" అన్నట్లుగా మాట్లాడుతున్నారన్న ఆరోపణలు స్థానిక వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. సర్కిల్ పరిధిలో జరుగుతున్న ప్రతి విషయం ఉన్నతాధికారులకు తెలిసేలా ఉంచుతున్నానని, వారిని తరచూ సంతోషపరుస్తూ ఉండడం వల్ల ఎవరూ ప్రశ్నించలేరని ఆయన కొంతమంది సహచరులతో చెప్పుకున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పత్రికల్లో వార్తలు వచ్చినా భయపడాల్సిన అవసరం లేదనడం, వార్తలపై స్పందించే జిల్లా శాఖాధికారుల చిట్టా వివరాలూ తన చేతిలోనే ఉన్నాయనే ధైర్యవాక్యాలు వినిపిస్తున్నాయన్న విమర్శలు ఈ పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, భూత్పూర్, మూసాపేట మండలాల్లో బెల్ట్ దందా బహిరంగంగా సాగుతుండటంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. శాఖ లక్ష్యలు సాధించాలంటే ఇలాంటి దందాలను చూసుకోక తప్పదని ఆ అధికారి వాపోయారనే మాటలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. గ్రామాల మధ్యలో, రోడ్ల పక్కన, కాలనీల సరిహద్దుల్లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతుండటంతో అనేక కుటుంబాల్లో కలహాలు, అప్పులు, సామాజిక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తుండగా, మహిళలు మాత్రం రాత్రివేళలు భయంతో గడుపుతున్నట్లు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో రాజాపూర్‌కు చెందిన కొందరు యువకులు గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్



విజయేంద్ర బోయిని కలిసి, బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి మరియు ఎస్సైల పాత్రలపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలనీ వారు కోరినట్టు సమాచారం. వారు సమర్పించిన ఫిర్యాదులో, అక్రమ దందాలకు వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను పూర్తిగా కూల్చివేయాలని, లేకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందనే హెచ్చరిక కూడా ఉందని తెలుస్తోంది. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించాలి. బెల్ట్ దందా నడిపే వారిని, వారికి మద్దతిస్తున్న అధికారులను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. లేనిపక్షంలో "సారు జోలికొస్తే ఎవరికీ ఏమీ చేయలేరు" అన్న భావన మరింత బలపడుతుందనే భయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



## -లీగల్ సర్వీసెస్ అథరిటీ సెక్రటరీ ఏ.శ్రీదేవి

నాగర్ కర్నూల్: జనవరి 06ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో నాగర్ కర్నూల్ నందు రోడ్డు సురక్ష అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ. శ్రీదేవి సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ నాగర్ కర్నూల్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు, టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు లో ప్రయాణికులు సురక్షతంగా ప్రయాణించాలంటే అది డ్రైవర్ పైన ఆధారపడి ఉంటుందని ఎప్పుడైతే డ్రైవర్ అన్ని రోడ్డు భద్రత నియమాలను పాటిస్తాడో అప్పుడే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షతంగా ప్రయాణించవచ్చుని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలు మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, నిర్ణీత వేగం కంటే ఎక్కువ వేగంగా వెళ్ళడం, ట్రాఫిక్ నియమాలను పాటించక పోవడమని కాబట్టి అందరూ రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు పాటించి సంతోషకరంగా జీవించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలవల్ల మనతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఆర్థికంగా, మానసికంగ ఇబ్బందులకు గురి అవుతారు అన్నారు. కాబట్టి అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షతంగా ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో శ్రీ శ్రీరామ్ ఆర్య-డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, జి. పవన శేష సాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, యాదయ్య ఆర్టిసి డిపో మేనేజర్ అనుప్ రెడ్డి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.




# కోటకొండ డబుల్ రోడ్డును వెంటనే పూర్తిచేయాలి

## బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యం లో కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది .

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 06( ప్రజా జ్యోతి)**

అప్పకి పల్లి నుండి కోయిలకొండ కు 2022 - 23 సంవత్సరం లో డబుల్ రోడ్డు మంజూరు అయింది . అట్టి రోడ్డు పనుల్లో బొమ్మను పాడ్ నుండి బోయిల పల్లి వరకు రోడ్డు పనులు ఆపివేశారు మరియు కోట కొండ గ్రామ శివారులో ఫారెస్ట్ పర్మిషన్ రాలేదని అట్టి పనులు కూడా నిలిపివేశారు అదేవిధంగా కోట కొండ గ్రామంలో కూడా ఎలాంటి పనిని ప్రారంభించలేదు. ఇట్టి పనులు ఆపడం వలన రోడ్డుపై వెళ్ళే ప్రజలకు దుమ్ము , ధూళి తో పాటు ప్రయాణం కూడా నరకప్రాయంగా సాగుతుంది.

ప్రజలు వైద్యం కోసం వెళ్ళడానికి , అంబులెన్సు కూడా గ్రామాలకు రావడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారు . గత వర్షాకాలంలో రోడ్డు బురదమయమయ్యి బస్సులు రాక నారాయణ పేటకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఇబ్బంది పడ్డారు .రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయాలని చాలా సార్లు ధర్నాలు చేయడం జరిగింది . ఇదే విషయమై కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచిన ,

ఈ విషయంపై ఎన్నో సార్లు ఎశ్రీఖ గార్కి తెలియజేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు నేటికి ఎలాంటి పురోగతి లేదు. గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు ప్రస్తుత ప్రభుత్వంలో పనులు జరగక పోవడం విడ్డూరంగా ఉందని




ఎద్దేవా చేశారు. కోట కొండ డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి రోడ్డు ను పూర్తి చేయాలని లేని పక్షం లో అదే రోడ్డు పై బైఠాయించి ధర్నా లు , రాస్తారోకోలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కోట కొండ గ్రామ సర్పంచ్ ఈడ్గి వెంకట్రాములు గౌడ్ గారు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు_ంచే శ్రీనివాసులు గారు , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేపూర్ రాములు , గ్రామ్ ఉపసర్పంచ్ చేన్నప్ప యాదవ్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాక ప్రవీణ్ ,మరియు నాయకులు చెందులాల్ , వరంగల్ చంద్ర శేఖర్ , వెంకటయ్య , గొల్ల చేనప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోటీచేసిన సర్పంచ్ అభ్యర్థులు లెక్కలు సమర్పించాలి : ఎంపీడీఓ

**చిన్నంబావి, జనవరి 5 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల లెక్కలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని మండల ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ సూచించారు. సెక్షన్,23 ప్రకారం సర్పంచ్ గుర్తులు వచ్చిన తేదీ నుంచి డిసెంబర్ 18 వరకు జరిగిన ఎన్నికల వ్యాయాలకు సంబంధించిన బిల్లులు, స్లిప్పులు సమర్పించాలన్నారు. గెలిచినవారు, ఓడినవారు అన్న తేడా లేకుండా అన్ని సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను జనవరి 9వ తేదీలోపు అందజేయాలని తెలిపారు. ఓటర్ జాబితా ప్రకారం సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా రూ. 1.50 లక్షలు, వార్డు సభ్యులు రూ. 30 వేల వరకు చేసిన ఖర్చుల బిల్లులను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులను మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా డిస్క్వాలిఫై చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 9న ఎన్నికల వ్యయ పరిశీలకులు తనిఖీకి రానున్నందున, అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలతో పాటు బ్యాంక్ స్టేట్‌మెంట్ జిరాక్స్‌ను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు సహకరించాలి

## వాడ వాడ పర్యటనలో సర్పంచ్ హనుమంత రెడ్డి

**నర్వ జనవరి 26 ప్రజా జ్యోతి**

గ్రామస్తుల సహకారం ఉంటేనే కాలనీలలో సమస్యలు పరిష్కారమవుతాయని నర్వ గ్రామ సర్పంచ్ టి హనుమంత రెడ్డి అన్నారు, వాడవాడల పర్యటనలో భాగంగా మంగళవారం ఐదో వాడు లో, ఆరవ వార్డులో సమస్యలపై పర్యటించారు, ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని ఆయా వార్డులలో వార్డు సభ్యుల తో కలిసి తిరుగుతూ పారిశుద్ధ్యం, శుభ్రత పరిశుభ్రత అనే కార్యక్రమం తో ముందుకెళుతూ ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్లపై మురుగు నీటిని పారవేయకుండా, కుళాయిల నీటిని వృధా చేయకుండా, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు, అవసరమైనచోట ఇంకుడు గుంతలు మరుగుదొడ్లను నిర్మించేందుకు గ్రామపంచాయతీ ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు, పలుచోట్ల మురుగునీరు కాలువలను, అంతర్గత రోడ్లు, అవసరమైన చోట వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు ముళ్ళ పొదలు, తదితర సమస్యల కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు అజయ్, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఆరోవాడు సభ్యురాలు సోనీ నరసింహులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,





# గ్రామ పిల్లల రక్షణ కమిటీ సమావేశం

## -డ్రాప్‌ఔట్‌ల గుర్తింపు, పోషణపై స్పష్టమైన తీర్మానాలు





**చిన్నంబావి జనవరి 6 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్,గ్రామంలోని ప్రతి చిన్నారి భద్రత, చదువు, ఆరోగ్యం గ్రామ పాలకవర్గం బాధ్యతేనని పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ కేతాపగ జయమ్మ, లక్ష్మయ్య స్పష్టం చేశారు.గ్రామంలో నిర్వహించిన విలేజ్ చైల్డ్ కమిటీ సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశానికి ఉప సర్పంచ్ ఎం. నరేష్ యాదవ్, గ్రామ కార్యదర్శి, ప్రభుత్వ పాఠశాల,ప్రధానోపాధ్యాయురాలు అలివేల, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పిల్లల రక్షణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు.గ్రామంలో మధ్యలో చదువు మానేసిన డ్రాప్‌ఔట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. అలాగే చిన్నపిల్లల్లో కనిపిస్తున్న శారీరక, మానసిక సమస్యలు, ఆహార లోపం వల్ల వచ్చే అనారోగ్య పరిస్థితులను తొలిదశలోనే గుర్తించి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన పోషక పదార్థాలు అందించే బాధ్యతను అంగన్వాడీ కేంద్రాల ద్వారా చేపట్టాలని సమావేశం తీర్మానించింది. గ్రామ పిల్లల సంరక్షణ కమిటీ ప్రతి నెల తప్పనిసరిగా సమావేశమవుతుందని, ప్రతి నెల మొదటి మంగళవారం ఈ సమావేశం నిర్వహించాల్సిందేనని స్పష్టం చేశారు.పిల్లల భవిష్యత్తే కమిటీ లక్ష్యం.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,"గ్రామంలో ఒక్క పిల్లవాడు కూడా చదువుకు దూరం కాకూడదు. ఆరోగ్యం, భద్రత, పోషణపై గ్రామం మొత్తం అప్రమత్తంగా ఉండాలి. పిల్లల రక్షణే గ్రామ పిల్లల రక్షణ కమిటీ ప్రధాన ఉద్దేశం" అని,తెలిపారు.ఉపసర్పంచ్ ఎం. నరేష్ యాదవ్ మాట్లాడుతూ,
"పిల్లల సమస్యలను కుటుంబాలకే వదిలేయకుండా గ్రామస్థాయిలో పరిష్కరించాలి. అప్పుడే బలమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది" అని అన్నారు.ఈ సమావేశం ద్వారా పిల్లల సంరక్షణపై గ్రామస్థాయిలో స్పష్టమైన కార్యాచరణ రూపుదిద్దుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయురాలు అలివేల అంగన్వాడి టీచర్లు కే గోవిందమ్మ బీ. గోవిందమ్మ అరుణ ఆశ వర్కర్లు సుజాత మాధవి వాచర్లు బాలకృష్ణ తెలుగు కృష్ణయ్య హుస్సేన్ రెడ్డి కొములయ్య మల్టీ పర్పస్ వర్కర్లు శ్రీనివాసులు రామకృష్ణ వాటర్ మాన్ ఎల్లయ్య రాజేశ్వరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ యుగంలో విద్యకు కొత్త ఊపిరి

**– పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ**

**– పోటీ పరీక్షల్లో మహబూబ్‌నగర్ విద్యార్థులు ముందంజలో నిలవాలన్న లక్ష్యంతో కార్యక్రమం**

**మహబూబ్‌నగర్ జనవరి 06 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం, నగరంలోని ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ డిజిటల్ పాఠ్యవస్తువులు, విద్యార్థుల విద్యాబలోపేతానికి కీలకంగా ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చాణక్య హైస్కూల్, శ్రీ బాలాజీ హైస్కూల్, శ్రీ అక్షర, దయానంద్ విద్యా మందిర్, శ్రీ సరస్వతి శిశు మందిర్, ఫాతిమా హైస్కూల్, క్రీస్తు జ్యోతి, ప్రజ్ఞ హైస్కూల్, ఢిల్లీ ఒలింపియాడ్, మాస్టర్ మైండ్, శిశు వికాస్, సంస్కార్, సన్ షైన్ తదితర పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే గారి ఆత్మీయ కానుకగా క్యాంపు కార్యాలయ సిబ్బంది అందజేశారు. డిజిటల్ యుగంలో విద్యార్థులు బోర్డు పరీక్షలు, పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ముఖ్యంగా జిల్లాకు చెందిన విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించేలా నాణ్యమైన అధ్యయన వనరులు అందించటం ఈ కార్యక్రమం లక్ష్యంగా నిలిచింది. డిజిటల్ స్టడీ మెటీరియల్స్ తమ చదువుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని విద్యార్థులు పేర్కొంటూ, తమపై చూపిన శ్రద్ధకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పున్నమి యజ్ఞ భరత్ నియామకం

నారాయణపేట నియోజకవర్గం
ప్రతినిధి జనవరి 06 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా మరికల్ మండలానికి చెందిన పున్నమి యజ్ఞ భరత్ అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగింది. సోమవారం శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో నారాయణపేట జిల్లాకు చెందిన పున్నమి యజ్ఞ భరత్ అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంపై ప్రత్యేక నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగిందని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పున్నమి యజ్ఞ భరత్ తనపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ముందుగా రాష్ట్ర ఏబీవీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని,పాఠశాల, కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# పాత పల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక...



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 06( ప్రజా జ్యోతి)**
ఈనెల ఐదో తారీకు రోజున కాకతీయ యూనివర్సిటీలోనీ గెస్ట్ హౌస్ లో ాణాఖ విద్యార్థి సంఘం 12వ మహాసభలను 40 మంది ప్రతినిధులతో మహాసభలను జయప్రదం చేసుకోవడం జరిగింది అదే యూనివర్సిటీలో చదువుతున్న ధన్వాడ మండలం పాత పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి బాలకృష్ణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు....

పాత పల్లి గ్రామంలో ప్రైమర్ స్కూల్లో చదువుకొని హై స్కూల్,ఇంటర్ ధన్వాడ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హై స్కూల్ గవర్నమెంట్ కళాశాలలో చదువును పూర్తి చేశాడు నిమిత్తం డిగ్రీ నారాయణపేట లోని సూర్యలక్ష్మ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు అదే క్రమంలో బిఈడి పూర్తి చేసి పీజీలో కాకతీయ యూనివర్సిటీలో సీటు సంపాదించాడు అదే ప్రాంతంలో తను చిన్నప్పటినుండే కమ్యూనిస్టు భావజాలాలతో పెరిగినటువంటి బాలకృష్ణ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ని నారాయణపేట జిల్లా ప్రాంతంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి క్రియాశీలకంగా కార్యక్రమాలలో పాల్గొన్నారు అనేక ఉద్యమాలు జైల్లో నిర్బంధాలు గడిపిన బాలకృష్ణ ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడిగా కావడంతో గ్రామస్తులంతా అభినందనలు తెలిపినారు,

ఒక సాధారణ కుటుంబంలో పుట్టినప్పటికీ చదువు ను ఎక్కడ నెగ్లెట్ చేయకుండా చదువుకుంటేనే మనలాంటి సాధారణమైన కుటుంబాలకు చదివే గౌరవా న్ని నిలబెడుతుంది,కావున వివిధ గ్రామాలలో చదువుకునే విద్యార్థులంతా ఉన్నత స్థాయిలో ఉండాలంటే ఉన్నత చదువులు చదవాలన్నారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న పీడీఎస్యు విద్యార్థి సంఘం మీకు అందుబాటులో ఉంటుంది కాబట్టి మీకు ఏ సమస్య ఉన్నా పిడిఎస్యు నాయకులకు చెప్పి మీ సమస్యలను పరిష్కరించుకోండి ఈ యూనివర్సిటీలో మన ప్రాంతానికి చెందిన ఏ విద్యార్థికి ఎలాంటి సమస్యలు ఉండకుండా చూసుకుంటానని ఆ ప్రాంత విద్యార్థులకు హామీ ఇచ్చారు గ్రామంలో.

# విజయవంతంగా తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్

**-విద్యార్థులకు ఆత్మరక్షణ ఎంతోఅవసరం**
**-జిల్లా అధ్యక్షుడు డాక్టర్. తెప్ప శ్రీనివాస్**

నాగర్ కర్నూల్: జనవరి 06ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర మోడల్ స్కూల్లో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్ష విజవంతమైనట్లు నిర్వాహకులు ఒకప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలో కిక్స్,పంచస్, బ్లాక్స్,పుంసే,ఫైట్ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభకనపర్చి ఎల్లో బెల్ట్ సాధించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండెంట్ సరిత చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫైట్లు, బెల్ట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీనివాస్ మాట్లాడుతూవిద్యార్థులకు విధ్య,ఆత్మ రక్షణ,అవసరం ఫోన్ కుఆడక్ట్ కాకుడా జాగ్రత్త వహించాలన్నారు. జిల్లాతైక్వాండో జనరల్ సైక్రటరీ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి,విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

